# పాఠము - 54

# 'నా బానిస' అని పలకరాదు

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) బోధనను హజరత్ అబూ హురైర (రజి అల్లాహు అన్హు) ఇలా ఉల్లేఖించారు: మీరెవరూ మీ సేవకులను, "నీ ప్రభువుకు అన్నం తీసుకొనిరా లేదా నీ ప్రభువుకు నీళ్ళు తీసుకొనిరా" అని పలకవద్దు......... "అధికారి" అని పలకండి, మీ బానిసలను, "నా దాసుడు, నా దాసి" అని పలకవద్దు. "నా సేవకులు" అని పలకండి.

(సహీ ముస్లిం)

## దీనిలో 5 ప్రకరణములు కలవు

1) 'నా బానిస' అనుట నిషిద్ధం.

2) బానిసలు తమ అధికారిని 'మా ప్రభువు' అనుట నిషేధించబడింది.

3) అధికారులు తమ సేవకులను "దాసులు, బానిసలు" అని పలుకుటకు బదులు సేవకులు అని పలకవలెనని బోధించబడెను.

4) బానిసలు తమ అధికారిని 'మా అధికారి లేదా మా పెద్ద' అని పలుక వలెను.

5) దీనికి అసలు కారణం, ఏకదైవారాధన శ్రేష్ఠతకు భంగము కలగకుండా ఉండటం. కనుక మాటలలో ఇతరులను, పిలుచుటలో కూడా ఏకదైవా రాధన శ్రేష్ఠతకు భంగం ఏర్పడకుండా జాగ్రత్త వహించవలెను.